క్లుప్తంగా

పీడియాట్రిషియన్ నియామకం

నక్కపల్లి: తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ సౌమ్య మైఖేల్‌ను నక్కపల్లి 50 పడకల ఆస్పత్రి పీడియాట్రిషియన్‌గా నియమిస్తూ ఏపీవీవీపీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో బాధ్యతలు స్వీకరించిన ఆమెను ఏపీ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ పలువురు ప్రజాప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది గురువారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలుంటే ఆస్పత్రికి తీసుకొచ్చి, వైద్యం పొందవచ్చన్నారు. ప్రజారోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. వీసం మాట్లాడుతూ ఇక్కడ చిన్నపిల్లల వైద్యనిపుణులు లేకపోవడంతో తుని, పాయకరావుపేట, విశాఖలోని ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదని, స్థానికుల ఇబ్బందుల్ని గుర్తించి పీడియాట్రిషియన్‌ను నియమించడం పట్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టు రహిత సమాజం కోసం కృషి



కుష్టువ్యాధి నివారణపై మాట్లాడుతున్న ఏఎన్ఎం గుణలక్ష్మి

మునగపాక: కుష్టు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాగులాపల్లి సబ్‌సెంటర్ ఏఎన్ఎం వెలగా గుణలక్ష్మి కోరారు. మండలంలోని నాగులాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలకు కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి ప్రమాదకరం కాదన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి నిర్మూలన సాధ్యమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, హైస్కూల్ హెచ్ఎం శంకరరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' నేడు

మునగపాక: మండలంలోని నాగవరంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.మన్మధరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సంక్షేమ పథకాల వివరాలతో రూపొందించిన ఫ్లెక్సీ ఆవిష్కరణతో పాటు, ప్రజలు వివిధ సంక్షేమ పథకాల పొందిన లబ్ధిని వివరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు, ప్రజలు హాజరుకావాల్సిందిగా కోరారు.

గురుస్వామి మళ్ల శివ శివైక్యం



దుర్గాదేవి పూజారిగా మళ్ల శివ

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటకు చెందిన గురుస్వామి మళ్ల శివ శివైక్యం చెందారు. 38 సార్లు అయ్యప్ప మాలధారణ, శబరిమలకు సైకిల్ యాత్ర, నిత్యం ఆధ్యాత్మిక చింతనతో గడిపే ఆయన గురువారం తెల్లవారుజామున అయ్యప్ప మాల ధారణలోనే తుదిశ్వాసవిడిచారు. దీంతో అయ్యప్ప మాలధారులు, భక్తులు దుఃఖంతో గ్రామంలో విషాదం అలముకుంది. 1985లో అయ్యప్ప మాలధారణ ప్రారంభించిన ఆయన, గ్రామంలోని దుర్గాదేవి నిర్మాణంలో పాల్గొని, పూజారిగా సేవలందించారు.

కామ్రేడ్ శంకరయ్యకు నివాళి



శంకరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం శ్రేణులు

అచ్యుతాపురం(అనకాపల్లి): కమ్యూనిస్ట్ యోధుడు, కామ్రేడ్ ఎన్.శంకరయ్య(102) మృతికి అచ్యుతాపురం సీపీఎం నాయకులు గురువారం సంతాపం ప్రకటించాయి. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కన్వీనర్ ఆర్.రాము మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు శంకరయ్య మృతి కమ్యూనిస్ట్ పార్టీతోపాటు దేశానికి లోటుగా అభివర్ణించారు. శంకరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కె.సోమునాయుడు, పైడిరాజు, రమణ పాల్గొన్నారు.

జనం కోరిక.. మళ్లీ జగనే రావాలి

ఊరూ వాడా ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

'అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే కావాలని జనాలు బలంగా కోరుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఊరూవాడా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. స్థానికంగా ప్రభుత్వ సంక్షేమ లబ్ధి ఏ మేరకు కలిగిందో.. గణాంకాలతో సహా వివరిస్తున్నారు. దీంతో ప్రజలు జగన్‌కే తమ మద్దతు తెలుపుతున్నారని నేతలు ఆనందంగా చెప్తున్నారు.



సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



ఎస్.నర్సాపురం సభలో మాట్లాడుతున్న చిక్కాల రామారావు



రాజుపేటలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అచ్చియ్యనాయుడు



పురుషోత్తపురం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు



పెదపల్లిలో సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు



రాజుపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న అచ్చియ్యనాయుడు



వేంపాడులో లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరిస్తున్న నర్సింహమూర్తి

యలమంచిలి(అనకాపల్లి రూరల్): గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. మండలంలోని పురుషోత్తపురంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి గణాంకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పాలన, ప్రస్తుత జగనన్న పాలనకు ఉన్న తేడాను గమనించాలన్నారు. మహిళలంతా మరోసారి జగనన్నకు మద్దతుగా నిలిచి మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాలు జగన్‌తో పోటీ పడలేక పొత్తులతో, మోసపూరిత హామీలతో వస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో అప్పలనాయుడు, పంచాయతీరాజ్ డీఈఈ మునిశేఖర్, మండల ఇంజినీర్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు రాజాన సునీత, గొన్నాబత్తుల శివ, తోకల రాజు, రాజాన మహాలక్ష్మి, దుబాసి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, రేగుపాలెం ఎంపీటీసీ రాజాన శ్రీను పాల్గొన్నారు.

పెదపల్లిలో..

మున్సిపాలిటీ పరిధి పెదపల్లిలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధి ఫ్లెక్సీని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. సచివాలయ సంక్షేమ కార్యదర్శి గత నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనన్ని పథకాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండలరావు, దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. తిమ్మాపురం సచివాలయం -1లో గురువారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రూ.వేల కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. వలంటీర్లు, గృహ సారథులు లబ్ధిదారులతో మాట్లాడి జగనన్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించాలన్నారు. పార్టీ నాయకులు పర్యవేక్షించాలన్నారు. గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినపుడు వచ్చిన వినతుల మేరకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేసి, అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం చేపట్టే ఏ పనులకూ ఆటంకం ఉండరాదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఎంపీడీవో రామచంద్రమూర్తి, పార్టీ నాయకులు అద్దేపల్లి నూకునాయుడు, శ్రీపతిరాజు, కశింకోట నీలేంద్రరావు, బొండా దివాణం, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పాయకరావుపేట: రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో అమలు చేసింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. మండలంలోని ఎస్.నర్సాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అంతకు ముందు గ్రామానికి మంజూరైన రూ.16 కోట్ల అభివృద్ధి, సంక్షేమ లబ్ధి వివరాలతో రూపొందించిన డిస్‌ప్లేను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. సమావేశంలో పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వై.అన్నవరం, సర్పంచ్‌లు కోడ కోటేశ్వరరావు, వంగలపూడి రామారావు, పన్నీరు బాబ్జి, గెడ్డమూరి శ్రీనివాసరావు, యన్నంరెడ్డి లోవరెడ్డి, సకిలేటి రాము, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, ఎంపీటీసీలు కొంతం నరేష్, యాగదాసు శ్రీదేవి శేఖర్, నాయకులు పల్లేల వెంకట్, పల్లేల కృష్ణార్జునరావు, పెనుమత్స నాగేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకూ మేలు

మునగపాక: అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తెలిపారు. మండలంలోని రాజుపేటలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల లబ్ధి వివరాలతో ఉన్న ఫ్లెక్సీని ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కిలాడి దేముడు, కొల్లి ముసిలినాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, పార్టీ అధికార ప్రతినిధి పిట్టా మంగారెడ్డి, పార్టీ నేతలు నాగిరెడ్డి, ఇందల నాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, సంతోష్‌కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాంబిల్లి: జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎంపీపీ జి.శిరీష్‌శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ అన్నారు. వెల్చూరులో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో కోట్లాది రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి చేసిన జగనన్నకు అండగా నిలవాలన్నారు. ధూళి నాగరాజు, పిన్నంరాజు కిషోర్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలో కేవలం ఆ పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందేవని, జగనన్న పాలనలో అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమం, అభివృద్ధి వివరాలతో ఉన్న ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, పలువురు అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నక్కపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత స్థానిక నాయకులు, కార్యకర్తలపై ఉందని పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అన్నారు. గురువారం వేంపాడులో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు, జగన్ పాలన మధ్య వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. చాలా మంది చంద్రబాబు చెప్పినవన్నీ బూటకమేనని, ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని చెప్పారు. సీఎం జగన్ పాలనలో ప్రతి ఒక్కరికీ నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే సంక్షేమ లబ్ధి అందుతోందన్నారు. అనంతరం గ్రామంలో తమ ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, పార్టీ నాయకులు సురేష్‌రాజు, మొల్లి శ్రీను, బాబూరావు పాల్గొన్నారు.

తుని చేరిన ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర



పాయకరావుపేట నుంచి తునికి బయలుదేరిన పాదయాత్ర

పాయకరావుపేట: విజయనగరం జిల్లా ఎస్.కోట నుంచి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించిన పాదయాత్ర గురువారం పాయకరావుపేట నుంచి కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో ప్రవేశించింది. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఎస్.కోట నుంచి తిరుమలకు 820 కిలోమీటర్లు, 43 రోజుల పాదయాత్ర చేస్తున్నారు. పాదయాత్రలో భాగంగా బుధవారం రాత్రి పాయకరావుపేటలో బస చేశారు. గురువారం ఉదయం 7 గంటలకు పాయకరావుపేట నుంచి తుని బయలుదేరారు. స్థానిక నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యుడు కాదా రామకృష్ణ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మాజీ ఎంపీటీసీ ధనిశెట్టి బుజ్జి తుని వరకు ఆయనకు సంఘీభావంగా వెళ్లారు.

పుస్తక పఠనం ద్వారా మేధోశక్తి



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మునగపాక: పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో మేధోశక్తి పెరుగుతుందని గణపర్తి హైస్కూల్ హెచ్‌ఎం జయలక్ష్మి తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి, జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అప్పలనరసమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంబిల్లి: దిమిలి శాఖా గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహించినట్లు లైబ్రేరియన్ ఎస్.శకుంతల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలన్నారు. పోటీల్లో దిమిలి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతోపాటు యునిక్ స్కూల్, ఉషోదయ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచండి



నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీజోష్



కోటవురట్ల శాఖా గ్రంథాలయంలో..

కోటవురట్ల: విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేలా బోధన ఉండాలని ఎంఈవో శ్రీజోష్ సూచించారు. స్థానిక గొల్లపేట ఎంపీపీ స్కూల్‌ను ఆయన గురువారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించి నోట్ పుస్తకాలు పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ సులభ రీతిలో బోధన ఉండాలని, చదువుపట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంచాలని అన్నారు. హెచ్ఎం జీవన్ ఉన్నారు.

కోటవురట్ల: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని ఉపాధ్యాయుడు ప్రసాద్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం

యలమంచిలి(అనకాపల్లి రూరల్): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తున్నామని ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. గురువారం మండలంలో రూ.71.82 లక్షలతో నిర్మించిన పోతురెడ్డిపాలెం, పులపర్తి, కృష్ణాపురం రైతు భరోసా కేంద్రాల భవనాలు, రూ.43 లక్షలతో నిర్మించిన పురుషోత్తపురం గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల చెంతకే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ కోట్లాది రూపాయలతో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎంగా జగన్ బాధ్యతలు స్వీకరించగానే పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు గ్రామ స్వరాజ్యం స్థాపించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో అప్పలనాయుడు, పంచాయతీరాజ్ డీఈఈ మునిశేఖర్, మండల ఇంజనీర్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు రాజాన సునీత, గొన్నాబత్తుల శివ, తోకల రాజు, రాజాన మహాలక్ష్మి, దుబాసి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, రేగుపాలెం ఎంపీటీసీ రాజాన శ్రీను, వర్రే గాంధీ, మర్రి రాజు, వూటకూటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు అందుకున్న విద్యార్థులు

మునగపాక: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మునగపాక హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు కోరారు. మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపట్ల ఇష్టాన్ని పెంచుకోవాలన్నారు. క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మ్యాజిక్ బస్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పీడీ సన్యాసిరావు, నిర్వాహకులు పాలకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచరాత్రి ఉత్సవాలు అద్భుతం



ఎమ్మెల్యే కన్నబాబుకు అమ్మవారి ఫోటోను బహూకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

యలమంచిలి(అనకాపల్లి రూరల్): జిల్లాలో ప్రసిద్ధి చెందిన పంచరాత్రి ఉత్సవాలు అద్భుత అనుభూతి నిస్తున్నాయని ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని తులసీనగర్‌లో భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం పాతవీధిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవిందు, బొద్దపు ఎర్రయ్యదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు, భూలోకమాంబ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన అంబలం పూజ



మునగపాకలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద అంబలం పూజలో భక్తులు

మునగపాక: స్థానిక అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన అంబలం పూజ అంబరాన్నంటింది. అయ్యప్పస్వామి భక్తి గీతాలతో మునగపాక మార్మోగింది. అయ్యప్ప మాలలు ధరించిన స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో శివనాయుడు

మునగపాక: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో శివనాయుడు కోరారు. మండలంలోని తిమ్మరాజుపేట జెడ్పీ హైస్కూల్లో గురువారం బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ కార్యక్రమాలను బాలలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 14 నుంచి 20 వరకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం, బాలల హక్కులను పరిరక్షిద్దాం అంటూ నినదించారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి బాలలకు వర్తించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ, ఏపీ క్రాప్ చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం అప్పారావు, జిల్లా ఆర్టీఈ ఫోరం కన్వీనర్ ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల చవితి



వెంకటాపురంలో పుట్టలో పాలు పోసేందుకు వెళుతున్న భక్తులు



వెంకటాపురంలో పుట్టల వద్ద బాణసంచా వెలిగిస్తున్న దృశ్యం

మునగపాక: మండలంలోని పలు చోట్ల గురువారం నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. రైతుల తమ కమతాల్లోని పుట్టల వద్దకు కుటుంబాలతో చేరుకొని పుట్టల్లో పాలుపోసి, పూజలు నిర్వహించారు. వెంకటాపురంలో రాత్రి సమయంలో పలు కుటుంబాలు పుట్టలో పాలుపోయడం అనవాయితీ. దీనిలో భాగంగా సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ కనకప్పారావు కుటుంబ సభ్యులు తమ బంధుమిత్రులతో కలిసి పుట్టలో పాలు పోసి, నాగుల చవితి వేడుకలను జరిపారు. పుట్టల వద్ద బాణసంచా వెలిగించి సందడి చేశారు. శుక్రవారం కూడా నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పలు రైతు కుటుంబాలు ఏర్పాట్లు చేసుకున్నాయి.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు

యలమంచిలి(అనకాపల్లి రూరల్): ఈ నెల 20న యలమంచిలిలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర సన్నద్ధతపై పట్టణ నాయకులతో పట్టణంలోని గాంధీనగరంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే కన్నబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చేకూరిన ప్రయోజనాన్ని వివరించేందుకు నిర్వహించే బస్సుయాత్ర రెండో విడతలో తమ నియోజకవర్గానికి వస్తోందన్నారు. యలమంచిలిలో ప్రభుత్వాస్పత్రిని పరిశీలించి, వేలాది ద్విచక్రవాహనాలతో ర్యాలీగా అచ్యుతాపురంలో జరిగే బహిరంగ సభకు తరలివెళ్తారన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ బోదెపు గోవిందు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్‌చైర్మన్లు ఎర్రైపు సత్య గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, మళ్ల కొండబాబు, నగిరెడ్డి రమణ, వార్డు కౌన్సిలర్లు రాజాన శేషు, కొల్లి త్రినాథ్, రాజాన శ్రీను, రాజాన మహలక్ష్మి, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): ఈ నెల 20న అచ్యుతాపురంలో నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కన్నబాబురాజు పిలుపునిచ్చారు. గురువారం అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా బైక్‌ర్యాలీ, ఆపై బహిరంగసభ విజయవంతమయ్యేలా కృషి చేయాలన్నారు. ఇందుకు మండల నాయకులు స్థానిక పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, దేశంశెట్టి శంకరరావు, కోన బుజ్జి, నర్మాల కుమార్, పెన్నమరాజు వాసు, మండల నాయకులు పాల్గొన్నారు.